


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 16 నవంబర్ 2025 పేజీలు 9


## ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు అని,భారతదేశం అమూల్యమైన సంపద అని వీటి పురోభి వృద్ధి మనందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు అన్నారు. శనివారం గౌతంనగర్ డివి జన్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్ లో గల శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం వేదమం త్రోచ్చారణాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధల తో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మైనంపల్లి హన్మంత రావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా భక్తులకు, ఆలయ కమిటీ సభ్యులకు మైన ంపల్లి హన్మం తరావు శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవ ర్గం ఇన్ ఛార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బీ బ్లాక్ అధ్య క్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీకే శ్రీనివాస్,గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, మల్కాజిగిరి డివి జన్ అధ్యక్షుడు సంపత్ గౌడ్, సీనియర్ నాయకులు పీవీ సత్యనా రాయణ, సిరిగిరి రాజు, గుండా నిరంజన్, రాంచందర్, నాగరా జు, బాలరాజు యాదవ్, నాగరాజు,ఫరీద్, ప్రసన్నా ంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి




చార్మినార్, మేజర్ న్యూస్: సాంకేతికత పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కామాటిపురా ఇన్ స్పెక్టర్ జె.భాస్కర్ పిలుపునిచ్చారు. శనివారంనాడు హైదరాబాద్ పాతబస్తీలోని ఏషియన్ గ్రామర్ గ్రూప్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కామాటిపురా ఇన్ స్పెక్టర్ జె.భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ క్రైమ్ పెరిగిపోతోందని, ప్రజల అప్రమత్తతతోనే వాటిని అడ్డుకోగలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సైబ్ క్రైం అంటే ఏమిటీ, కంప్యూటర్, మొబైల్ ద్వారా చేసే ఇంటర్నేట్ ద్వారా జరుగుతున్న నేరాలు, ఆర్థిక సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలు, మన ఐడెంటీ కార్డుల దుర్వియోగం ఎలా జరుగుతుంది, ఆన్ లైన్ వేధింపులు, చిన్నారులపై సైబర్ నేరాలు, హాకింగ్, ఫేక్ లింక్ నేరాలు, ఆన్ లైన్ బ్యాంకింగ్ నేరాలు ఎలా జరుగుతున్నాయి, వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి, మోసపోతే ఎలా ఫిర్యాదు చేయాలి, ఏదైనా లింక్ లేదా ఇతర సాంకేతికత ద్వారా జరిగే నేరాలను ఎటలా స్క్రీన్ షాట్ షేవింగ్ చేయాలి అన్న దానిపై ఇన్ స్పెక్టర్ జె.భాస్కర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కామాటిపురా పోలీస్ సిబ్బందితోపాటు ఏషియన్ గ్రామర్ గ్రూఫ్ ఆప్ ఇన్ స్టిట్యూషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 17వ తేదీ నుంచి

## ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కారణంగా జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తాత్కలికంగా నిలిపివేయడం జరిగిందని,ఎన్నికల ప్రక్రియ కోడ్ ఆదివారంతో ముగిసిపోతుండడంతో,ఈనెల 17వ తేదిన సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన ప్రజలు తిరిగి తమ సమస్యలను జిల్లా కలెక్టరేట్‌కువచ్చి ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలను సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

### ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాసేవలో ప్రతినిత్యం కృషి చేస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

## మాధవ హిల్స్‌లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజక వర్గం లోని డివిజన్ లలో నెల కొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారా నికి కృషి చేస్తు న్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొ న్నారు. కొండాపూర్ డివిజన్ పరిది ,లోని మాధవ హిల్స్ కాలనీలో నెలకొన్న పలు సమ స్యలు, చేపట్టాల్సిన పలు అభి వృద్ధి పనులపై శనివారం కా లనీ వాసులు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే గాంధీ నివాసంలో

మిగతా 2లో

# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు







దుండిగల్ మేజర్ న్యూస్ : బాచుపల్లి పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుదేశ్న మైరాల్ నేతృత్వంలో "వండర్ ఫెస్ట్" పేరుతో నిర్వహించిన ఈ కార్నివల్ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులందరినీ ఒక చోటుకు తీసుకువచ్చి ఆనందభరితంగా, మరపురాని జ్ఞాపకాలతో నింపింది. ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది టాలెంట్ డిస్ప్లే ఈవై నుండి 8వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. నృత్యం, పాటలు, హిప్-హాప్, రాప్, ఫ్రీస్టైల్ ప్రదర్శనలతో స్టేజ్ రంగులమయమైంది. కార్నివల్ వాతావరణాన్ని మరింత సందడిగా మార్చుతూ స్కూలు ప్రాంగణం మొత్తం రంగురంగుల స్టాల్స్ తో నిండిపోయింది. విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాళ్లు, గేమ్ బూత్‌లు, యాక్టివిటీ కౌంటర్లు సందర్శకులను ఆకర్షించాయి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ అజయ్ కుమార్ యాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకర్నూల్ జిల్లా కేంద్రంలోని కర్నూల్ కన్వెన్షన్ ( బై రెడ్డి ఫంక్షన్ హాల్ ) లో నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం చర్ల ఇటిక్యాల గ్రామానికి చెందిన వసంత అరుణ ప్రభావతి - వసంత్ కుమార్ దంపతుల కూతురు వసంత చరిత యాదవ్ క్యాతం శ్రీ కాంత్ వివాహ వడుకల్లో బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గోరంట్ల సత్యనారాయణ యాదవ్, దివాకర్‌యాదవ్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ఆహ్వానం





నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీనివాస్ నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆవుల జగన్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పూజ మహోత్సవానికి మాజీ మేయర్, కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని శనివారం కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్, ఆవుల జగన్ యాదవ్, నాగరాజ యాదవ్, చారి, దశరథ్ లు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

# టీవీ నాగరంజనికి 'తెన్నేటి లత' పురస్కారం ప్రదానం



వంశీ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖరచయిత్రి డాక్టర్ తెన్నేటి లత 90వ జయంతిని త్యాగరాయగానసభలో నిర్వహించారు. ఆధునిక తెలుగు నవలా రచయిత్రులు సామాజిక అవగాహన-అంశంపై పరిశోధన చేసిన రచయిత్రి డాక్టర్ టీవీ నాగరంజనికి 'లత-వంశీ జాతీయ సాహితీ పురస్కారాన్ని'ప్రదానం చేసారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వంశీరామరాజు, డా.తెన్నేటిసుధాదేవి, శైలజ సుంకరవల్లి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## మాధవ హిల్స్‌లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి :**ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతామని, మ్యాన్ హెూల్ నుండి మ్యాన్ హెూల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అన్నారు.అసంపూర్తిగా మిగిలిపోయిన, డ్రైనేజి, రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాధవ హిల్స్ కాలనీ వాసులు శ్రీనివాస్, వెంకటేష్,రమేష్,చందు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కళా నిలయం నాట్య నీరాజనం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃపండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నాట్యనీరాజనం కార్యక్రమాన్ని కళానిలయం సంస్థ త్యాగరాయగానసభలో నిర్వహించింది. మంజుప్రియ, మేఘన,ఎస్.లక్ష్మి, విజయ్ వీజే డ్యాన్స్ స్టూడియో,విజయ్ ఆటా డ్యాన్స్ అకాడమీ, శివ, మైఖేల్ -నృత్యగురువుల శిష్యబృందం తమ సంప్రదాయ, జానపద నృత్యాలతో అలరించారు.స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి, హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్యఅతిథులుగా హాజరై నృత్యగురువులను, బాలలను సత్కరించి, సర్టిఫికేట్స్ ప్రదానం చేసారు. ప్రగతి శీల వీర శైవ సేవా సమాజము-కళానిలయం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. విజయలింగం, కోటగుండప్ప,జితేందర్,సీహెచ్ బద్రీనాథ్(ప్రగతి వీర శైవ సేవాసమాజం అధ్యక్షులు),చకిలం స్వప్న శ్రీనివాస్,వి.మురళీధర్,ఎం.వెంకటేశ్వరరావు, దైవజ్ఞశర్మ,ఉప్పల శ్రీనివాస్‌గుప్త -అతిథులుగా హాజరయ్యారు. ఏ.సురేందర్-ఏ.పుష్పలతలు (కళానిలయం)-సంస్థ అధ్యక్ష,ప్రధానకా ర్యదర్శులు ఈ వేడుకను నిర్వహించారు. బిబిపాటిల్,వీవీసజ్జనార్,రవికుమార్‌ల పుట్టినరోజులను పుర స్కరించుకుని సైతం ఈ వేడుకలను నిర్వహించారు.





జూబ్లీహిల్స్ ఉపక్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటి చేసి గెలుపొందిన వి.నవీన్ యాదవ్ కు మద్దతు పలికిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన నవీన్ యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్, రమేష్ యాదవ్, వెంకట్ యాదవ్ తదితరులు. **జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్**



డిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేని కలసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి తదితరులు.

**మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# యూసుఫ్ గూడలో బీఆర్ఎస్‌కు ఊహించిన దానికంటే అధిక ఓట్లు

## కీలక భూమిక వహించిన అప్పాల సురేంద్ర యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసుఫ్ గూడలో ఈసారి బీఆర్ఎస్ పార్టీకి 4 నుంచి 5 వేల ఓట్లు దాటవని అనేక రాజకీయ వర్గాలు భావించినప్పటికీ, ఫలితాల్లో పార్టీకి భారీగా ఓట్లు రావడానికి ప్రధాన కారణం యూసఫ్ గూడ కంటెస్టెడ్ కార్పొరేటర్ అప్పాల సురేంద్ర యాదవ్ అని పలువురు విశ్లేషిస్తున్నారు. వెంకటగిరి ప్రాంతంలోని 217 నుంచి 234 వరకు ఉన్న మొత్తం 18 బూత్‌లలో సురేంద్ర యాదవ్ తీవ్ర పోటీని కాంగ్రెస్ పార్టీకి ఎదురుగా నిలబెట్టారు. ముఖ్యంగా బూత్ నెంబర్లు 222 మరియు 227లో బీఆర్ఎస్ కి లీడ్ కూడా రావడం గమనార్హం. యూసుఫ్ గూడ డివిజన్ మొత్తంలో బీఆర్ఎస్ పార్టీకి 8109 ఓట్లు పోలగా, 217%-%234 బూత్‌లలో మాత్రమే 2592 ఓట్లు తెచ్చుకోవడం స్థానిక స్థాయిలో సురేంద్ర యాదవ్ ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ఈ 18 బూత్‌లలో:కాంగ్రెస్ %-% 3185 ఓట్లు, బీజేపీ %-% 600 ఓట్లు బీఆర్ఎస్ సాధించిన 2592 ఓట్లను పరిశీలిస్తే, చాలా బూత్‌లలో కాంగ్రెస్‌తో తేడా సింగిల్ డిజిట్స్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. వెంకటగిరి, యూసుఫ్ గూడ ప్రాంతాల్లో సురేంద్ర యాదవ్ ప్రత్యేకంగా పలు బూత్‌లపై దృష్టి పెట్టి, పార్టీలకు అతీతంగా ప్రజలను కలుపుకొని పనిచేయడం వల్ల బీఆర్ఎస్‌కు ఓటు మార్పిడి పెరిగిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సురేంద్ర యాదవ్ మార్క్ ఈ ఎన్నికల్లో యూసుఫ్ గూడలో స్పష్టంగా కనిపించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## సైబర్ నేరాలపై మంగళ్‌హాట్ ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన మంగళ్‌హాట్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సైబర్ తెలంగాణ పోలీసు ఆదేశాలమేరకు ,హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా నగరంపై ఆన్‌లైన్ ట్రేడింగ్,ఇన్‌వెస్ట్‌మెంట్ మోసాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించారని,సైబర్ నేరగాళ్లు నగరానికి చెందిన అమాయకులను నిండా మోసగించి, వారి ఖాతాలను ఖాళీ చేస్తుండడంతో హైదరాబాద్ నగర పోలీస్ సైబర్ క్రైమ్ యూనిట్ ప్రత్యేకంగా కరపత్రాలను ముద్రించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. సుదర్శన్ పేర్కొన్నారు. శనివారం మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూసలబస్తీలో ఎస్.ఐ.లు తోట అనూష, నరేష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏ.సి.పి. సుదర్శన్ మాట్లాడుతూ బెట్టింగ్,వీడియో కాల్స్,ఓ.టి.పి.ని షేర్ చేయరాదని,క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయవద్దని, ఆన్‌లైన్ ట్రేడింగ్,ఇన్‌వెస్ట్‌మెంట్ మోసాలపట్ల నగరవాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసగాళ్లు సోషల్ మీడియా,టెలిగ్రామ్,వాట్సాప్ గ్రూపులద్వారా అత్యధిక లాభాలు లేదా గ్యారంటీగా లాభాలను అందిస్తామంటూచెప్పి అమాయకులను గాలంవేసి,నిండా మోసగిస్తున్నారని,వారిపట్ల నగరవాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసగాళ్లు నకిలీ వెబ్‌సైట్లను,ట్రేడింగ్ డాష్ బోర్డులు,యాప్‌లను వాడి నకిలీ లాభాలు చూపించి, మరిన్ని పెట్టుబడులు పెట్టమంటూ అమాయకులను ప్రలోభపెట్టి నిండా ముంచుతున్నారని ఆయన పేర్కొన్నారు. నగరవాసులు నిర్ధారించని ప్లాట్ఫారమ్లలో పెట్టుబడి పెట్టకుండా, ఆన్‌లైన్ లాభ వాగ్దానాలను నమ్మకూడదని ఆయన హెచ్చరించారు. ఆన్‌లైన్ టాస్క్‌ల జోలికి ఏమాత్రం వెళ్ళవద్దని,.మల్టీ లెవల్ మార్కెటింగ్ ట్రాప్‌లో పడవద్దని, సంస్థల్లో పెట్టుబడి పెట్టె విషయంలో ఆచితూచి అడుగు వేయాలని,స్టాప్ థింక్ వెరిఫై ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. వాట్సాప్,ఇన్‌స్టాగ్రామ్ టెలిగ్రామ్‌లో వచ్చే యాడ్స్‌ను ఏమాత్రం నమ్మవద్దని,లక్ష రూపాయల పెట్టుబడితో కోట్లు వస్తాయంటే




ఖచ్చితంగా మోసపోవడమేనని ఆయన తెలిపారు. ఈజీ మనీకోసం ఆశపడితే,మీ బ్యాంకు ఖాతా ఖాళీ చేసుకోవల్సి వస్తోందని, ఏ.పి.కె. ఫైల్స్ ఇన్‌స్టాల్ చేయవద్దని, ఆపరిచిత లింక్స్‌ను ఏమాత్రం క్లిక్ చేయవద్దని, ఆపరిచిత వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలను ఏమాత్రం ఇవ్వవద్దన్నారు. గుర్తు తెలియని వారిని నమ్మి గుర్తింపులేని సంస్థల్లో డబ్బులను పెట్టుబడి పెట్టవద్దని గ్రూపుల్లోవచ్చే మెసేజ్‌లను ఏమాత్రం నమ్మరాదన్నారు. పెట్టుబడి పెట్టేముందు ఆయా సంస్థల వివరాలను పూర్తిగా నిర్ధారించుకోండి. తెలియని వెబ్‌సైట్లు,యాప్స్‌ను అస్సలు నమ్మవద్దన్నారు.ఏవరైనా సైబర్ మోసాలకు గురిఅయితే,వెంటనే 1930 అనే నెంబర్‌కు కాల్ చేయాలని ఏ.సి.పి. సుదర్శన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌నుంచి పెట్రో కార్-2 జమేదార్ నాయుడుతోపాటు స్థానికులు పాల్గొన్నారు.

# టీ హబ్‌లో హైదరాబాద్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025

## ఇండో యూరోపియన్ స్టార్టప్ సహకారంపై సమగ్ర చర్చ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఉన్నత విద్య, మేధో సంపత్తి, వాణిజ్యీకరణ ఇండో%-% యూరోపియన్ స్టార్టప్ సహకారం భవిష్యత్‌పై ఫస్ట్ జెన్%-% ఇండో యూరో సింక్రనైజేషన్ సంయుక్తంగా టీ హబ్ లో బుధవారం సదస్సు నిర్వహించారు. ఇన్నోవేషన్ సమ్మిట్ %-% 2025 పేరుతో నిర్వహించిన ఈ సదస్సులో విద్య, పరిశ్రమలు, ఆవిష్కరణ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఫస్ట్‌జెన్ వ్యవస్థాపకుడు, సీఈఓ ఫిలిప్ అస్మన్ మాట్లాడుతూ... హైదరాబాద్ ఇన్నోవేషన్ సమ్మిట్%-%2025లో ఇండో%-%యూరోపియన్ భాగస్వామ్యానికి కొత్త దిశ చూపనుం దన్నారు. స్థిరమైన ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాల ప్రాధాన్యత గురించి ఆయన వివరించారు. "స్థిరమైన ఆవిష్కరణలు", "అంతర్జాతీయ సహకారం" ప్రాధాన్యతను ఆయన వెల్లడించారు. ''ఇండియా%-%యూరప్ భాగస్వామ్యం కేవలం ఆర్థిక లాభాలకు మాత్రమే కాదు, జ్ఞాన మార్పిడి, మానవ వనరుల పరస్పర శిక్షణ, కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు కూడా తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఫస్ట్‌జెన్, ఐఈఎస్ సంయుక్తంగా సూపర్ 100 ఇన్నోవేటర్స్ విజయాలను ఇక్కడ ఘనంగా జరుపుకున్నారు. వివిధ విద్యాసంస్థల నుండి వచ్చిన నూతన ఆవిష్కరణల ప్రతిభను చాటిచెప్పిన వారిని గుర్తించి సత్కరించారు. స్ట్రైర్ బీస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బెర్ట్రం లోహ్‌ముల్లర్, ఏఐటిఏస్ అధ్యక్షుడు సి. అభిషేక్ రెడ్డి, అనురాగ్ యూనివర్సిటీ డైరెక్టర్ అనురాగ్ పల్లా, మలినేని గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ డా. మలినేని పెరుమాళ్లు తదితరులు ప్యానెల్ చర్చల్లో పాల్గొన్నారు. ఆవిష్కరణ ఆధారిత విద్యా విధానాలు, స్టార్టప్ ప్రాతిపదికన మాస్టర్స్ ప్రోగ్రామ్‌ల అమలుపై వీరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్యా విధానంలో నూతన ఆవిష్కరణల ఆవశ్యకతపై సుదీర్ఘంగా చర్చించారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా మేలుకువలతో కూడిన విద్యా విధాన ఆవశ్యకతను వివరించారు. దీనికితోడు కొత్త అంకురాల ఏర్పాటుతో రూపొందించి మాస్టర్ ప్రోగ్రాం గురించి సైతం మీరు చర్చించారు. ఆయా ప్రోగ్రాంలో అమలుపై వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. టి%-%హబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తలుకా ప్రత్యేకంగా మాట్లాడుతూ.. హైదరాబాదు భారతదేశ ఆవిష్కరణ రంగంలో వేగంగా ఎదుగుతున్న గ్లోబల్ హబ్‌గా నిలుస్తోందని తెలిపారు. టీ హబ్ ద్వారా ఎన్నో కొత్త ఆవిష్కరణలు వెలుగు చూస్తున్నాయన్నారు. ఎంతోమంది ప్రతిభావంతులకు ఇది సరికొత్త వేదికగా నిలుస్తుంది అన్నారు. దేశీయంగా అంతర్జాతీయంగా అనేక అవకాశాలను సృష్టించడంతోపాటు ఆర్థికంగా ఎదగడానికి సరికొత్త వేదికగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త భాగస్వామ్య విద్యాసంస్థలను ఆహ్వానించారు.

## స్పెషల్ లోక్ అదాలత్‌లో 430 కేసుల పరిష్కారం




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ కోర్టులో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో 14వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి సల్మా ఫాతిమా, ఏడవ అదనపు మిట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఫర్హీన్ బేగం, ఏపీపీ లావణ్య కుమార్,అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోడం ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్ మేకల సతీష్, జనరల్ సెక్రెటరీ అనుముల రామ్మోహన్, ప్రవీణ్ కుమార్, సాంబశివుడు, పద్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు. ఈ లోకదాలకు లో పరిష్కరించదగిన 430 కేసులను పరిష్కరించినట్లు వారు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




హయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ ఆదర్శకాలనీలోని ఎరుకల నాంచారమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, యూత్ ఫర్ సేవా ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ వైద్యులు 150 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. ఈ శిబిరంలో జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు నరసింహమూర్తి, గణేష్, ఫిజియోథెరపిస్ట్ ఎం. శ్రీనివాస్, యూత్ ఫర్ సేవా ప్రతినిధులు చరణ్, రాజశేఖర్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి రఘువీర్ రెడ్డి, డబుల్ బెడ్ రూమ్ కాలనీ అధ్యక్షుడు గండికోట భీమరాజు, బి.సిద్దు, క్రాంతి, సైదులు, లింగయ్య, దుర్గయ్య, మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు, విక్రమ్, మల్లారెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు వాలంటీర్ లుగా పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT, AT L.B.NAGAR**
S.O.P.No. 32 OF 2025
BETWEEN:
1.Koppula Ballamma W/o Late Koppula Ramaiah, Aged above 68 years Occ: Hose hold. 2. Koppula Yadamma D/o Late Koppula Ramaiah, Aged above 44 years Occ: Hose hold. 3. Koppula Venkateswarlu S/o Late Koppula Ramaiah, Aged above 43 years Occ: Business. 4. Koppula Mallesh S/o Late Koppula Ramaiah, Aged above 68 years Occ: Business
Both are Resident at Plot no.688, Tirmalanagar, Almasguda, Balapur Mandal, Rangareddy dist. 500058. ..Petitioners
AND
R1) All concerned
R2) SBI LIFE Insurance Company Limited ( PMJJBY ) Rep by Manager, R/o D.NO.5/8/654/1& 655, 2 nd floor, Srila Mall,Abids,Nampally station road, beside pullaReddy sweets hyderabad. 500001 T.G.
R3) Telangana Grameena Bank, Rep by manager Kadthal branch, Kadthal village, Rangareddy dist T.G. 509358.
..Respondents
Whereas the above-named Petitioners have filed the above suit seeking the granting succession certificate declaring the petitioners herein are the successors of late Koppula Srisailam for the claim of Rs.2,00,000/- in the Pradhan Mantri Jeevan Jyoti Bima Yojana (PMJJBY) scheme. Therefore, R1) All parties concernedare hereby requested to appear beforeTHE HON'BLE PRINICIPAL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT, AT L.B. NAGAR at 10.30 A.M. on 15-12-2025 either in person or through Counsel duly instructed if you have any objection. Otherwise, the matter will be heardand decided exparte in your absence.
(By order of the Court)
GK LEGAL FIRM
Rep.by: **VANAM VINODKUMAR**
Advocate
#Flat No.G3, HNo.4-176/4, Raghavendra Residency, RCI Road, Sri Satya Sai Nagar, Jillelguda, Balapur, Hyderabad. Ph:- 9949417431

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI**
S.O.P. NO. 39 OF 2025
Smt. Alamuru Durgabhavani @ B Durga Bhavani & Ors. …Petitioners
AND
M/s. ICICI Bank Ltd. & Ors.
…Respondents
To,
All Concerned …Respondent No. 3
Whereas the Petitioners named above have filed the above SOPseeking a Succession Certificate being the Legal Heirs of Late Bitragunta Rajendra Prasad and the Hon'ble Court has issued Summons to you and called for objections and the matter is posted on02-12-2025 for appearance and objections, if any. If there are any objections to the same, you are hereby directed to appear in the aforementioned matter at 10:30AM on 02-12-2025 either in person or through Counsel, failing which the matter will be decided on merits in your absence, as per law.
-BY ORDER OF THE COURT-
**K. MOHAN**
**G. RAM BABU**
**M. VIJAYA KRISHNA**
**NITISH KAROOR**
**K. SWATHI,** Advocates
Flat No. 14, Ist Floor, Madhukunj Apartments
S.P. Road, Secunderabad-03
+91 9848058087

# ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో పవర్ బోర్ల నిర్మాణం

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మంజూరు చేసిన నిధులతో మౌలాలిలో పవర్ బోర్ల నిర్మాణ పనులు ప్రారంభమైనాయని డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం ఆమె మౌలాలి డివిజన్ పరిధిలోని పిబీ కాలనీ ,గోకుల్ నగర్ కాలనీ లలో ఎంపీ ఈటల రాజేందర్ మంజూరు చేసిన నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పవర్ బోర్లను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ లో గతంలోని నాయకుల నిర్లక్ష్యమో, గత ఎమ్మెల్యే, ఎంపీల నిర్లక్ష్యమో కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఎంపీ నిధుల కేటాయింపు లో మౌలాలికి మొండి చెయి మిగిలిందని విమర్శించారు. నీటి ఇబ్బందులను గుర్తిం చిన తాను పిబి కాలనీ, గోకుల్ నగర్, ద్వార కామయి ఇలా పలు కాలనీవాసులను తీసు కొని వెళ్ళి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేం దర్ ని కలిసి కొత్త బోర్లు వేయించాలని కోరిన ట్లు కార్పొరేటర్ తెలిపారు. ప్రతి ఎండాకా లంలో మౌలాలిలో ఉండే పలు కాలనీలలో నీటి ఎద్దడికి గురవడం మనకు తెలిసిందే. ఈ సమస్య నుంచి గట్టెక్కడానికి ఎంపి నిధులు కేటాయిస్తానని ఆయన చెప్పడమే కాకుండా, వెంటనే నిధులు మంజూరు చేశారని చెప్పా రు. ఆ నిధులతో ఈరోజు మౌలాలిలో గోకుల్ నగర్, పీబి కాలనీలో నూతనంగా పవర్ బోరు నిర్మాణ పనులు ప్రారంభమైనాయని ఆమె వెల్లడించారు. తమ కాలనీలలో నీటి సమస్య పరిష్కారమైనందుకు పిబీ కాలనీ ,గోకుల్ నగర్ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిజెపి మౌలాలి డివిజన్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్ నేత, సాయినాధపురం, పార్వతి నగర్ కమిటీ అధ్యక్షుడు పూలపల్లి మాధవ్ యాద వ్, మోహన్ రెడ్డి, శ్యాంసుంద ర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, రామచంద్ర రెడ్డి, అడ్వ కేట్ కాశీనాథ్, పిబి కాలనీ ప్రెసిడెంట్ గోపాల్ గౌడ్, రామచంద్రరావు,మల్లేశ్వరరావు, బీర ప్ప, చారి, ఈశ్వరప్ప, సందీప్, నారాయణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ పోటీలో గీతం విద్యార్థికి బంగారు పతకం

## ఇండియన్ పికిల్ బాల్ నేషనల్స్-2025లో అద్భుత ప్రతిభ చాటిన ఆశ్రిత రాజు దాట్ల




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : భారతీయ పికిల్ బాల్ జాతీయ పోటీ-2025లో 18 ఏళ్లలోపు బాలికల రాష్ట్ర జట్టు ఈవెంట్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని బీ.ఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల అద్భుత ప్రతిభ కనబరచి బంగారు పతకాన్ని గెలుపొందింది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ టోర్నమెంటును భారతీయ పికిల్ బాల్ అసోసియేషన్ బెంగళూరులో ఈనెల 13 నుంచి 16వ తేదీ వరకు నిర్వహిస్తోంది. కర్ణాటక పికిల్ బాల్, ప్రియా ఉత్పత్తి-సబాలా (మిల్లెట్లతో తయారీ), ఇండియన్ పికిల్ బాల్ అసోసియేషన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) సహకారంతో నిర్వహిస్తున్న ఈ ఛాంపియన్ షిప్, దేశవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి యువ ప్రతిభను ఒకచోట చేర్చింది. ఈ పోటీలో అసాధారణ నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి, అంకితభావాన్ని ప్రదర్శించిన ఆశ్రితకు డైరెక్టర్ ప్రవృత్ బి.హెచ్., చీఫ్ రిఫరీ కునాన్ పోఖామా సంతకాలతో కూడిన ప్రశంసా పత్రంతో పాటు బంగారు పతకాన్ని ఇచ్చి సత్కరించారు . ఆశ్రిత సాధించిన అత్యుత్తమ విజయానికి గీతం సీనియర్ నాయకత్వం అభినందనలు తెలిపింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎం.నారాయణరావు చౌదరి తదితరులు జాతీయ వేదికపై గీతం తరఫున అద్భుతంగా ప్రాతినిధ్యం వహించి, విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచినందుకు ఆమెను ప్రశంసించారు. క్రీడా రంగంలో ఆమె నిరంతరం రాణించాలని మీ అభిలషించారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా వి105ఏ క్యాబ్ నెట్ ట్రెజరర్‌గా కొత్త వెంకటేశ్వర రావు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: వాసవి క్లబ్ జూబ్లీహిల్స్ చార్టర్ ప్రెసిడెంట్‌గా సేవలందించిన కొత్త వెంకటేశ్వరరావు, వాసవి క్లబ్ జిల్లా స్థాయిలో పలు కీలక పదవుల్లో పనిచేసి విశేష గుర్తింపు పొందారు. ఈ క్రమంలో, 2026 సంవత్సరానికి జిల్లా గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి ఆయనను క్యాబినెట్ ట్రెజరర్‌గా నియమించారు. ఈ సందర్భంగా గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి మాట్లాడుతూ, వెంకటేశ్వరరావు రాబోయే రోజుల్లో జిల్లా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా నాయకులు కూడా భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత పదవుల్లో సేవలందించాలని కోరారు. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, సంస్థ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని వెంకటేశ్వరరావు తెలిపారు.

# జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన వేత్త కాజల్ లఖానీ

## చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి : జయేష్ గుప్తా




సోమాజిగూడ/ మేజర్ న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన 2025, సామాజిక వేత్త కాజల్ లఖానీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు.భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని సామాజిక వేత్త కాజల్ లఖానీ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ నవంబర్ 23 తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు

# 1930టోల్‌ఫ్రీ నెంబర్, సైబర్ క్రైమ్‌పై అవగాహన!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సైబర్‌క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీలో నిర్వహించారు.డిజిటల్ అరెస్ట్,ఏపీకే యాప్స్, లోన్‌యాప్స్, గేమింగ్ యాప్స్, డేటింగ్ యాప్స్ ...తదితర సైబర్ క్రైమ్ లపై సిటీసెంట్రల్ లైబ్రరీ లో చదువుకుంటున్న నిరుద్యోగ యువతకు పోలీసు అధికారులు అవగాహన కల్పించారు.ముషీరాబాద్ ఇన్స్‌పెక్టర్ జీ.రాంబాబు,చిక్కడపల్లి డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ శంకర్,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ముషీరాబాద్ ఎండి నదీం హుస్సేన్, సైబర్ వారియర్ జోహ్రఫాతిమా...యువతకు వివిధ రకాల సైబర్ క్రైమ్స్‌ను వివరించారు. యువతీయువకులతో ముఖాముఖి నిర్వహించారు. పలువురు విద్యార్థులు తమ అనుభవాలను ,జరిగిన మోసాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కే.ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పి.పద్మజ,సిటీసెంట్రల్ లైబ్రరీ లైబ్రేరియన్లు ఎం.సుబ్బలక్ష్మి, ఎల్ చంద్రకళ, ప్రతిభారెడ్డి పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని కలిసి నవీన్ యాదవ్

## నవీన్ యాదవ్‌ని అభినందించిన రాహుల్ గాంధీ

## తెలంగాణ నేతలకు అభినందనలు తెలిపిన రాహుల్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించినందుకు ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీ నవీన్ యాదవ్‌ను అభినందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కాతో పాటు జూబ్లీహిల్స్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్ శనివారం న్యూఢిల్లీ లో సీనియర్ ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించినందుకు రాహుల్ గాంధీ నవీన్ యాదవ్‌ను అభినందించారు. నవీన్ యాదవ్ కి మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ మరింత విస్తృత పరచడానికి నవీన్ కృషి చాలా అవసరం అని, ఈ సందర్భంగా తెలంగాణ నాయకత్వం మొత్తం కలిసి చేసిన కృషిని ఆయన రాహుల్ గాంధీ ప్రశంసించారు.

## ఐడిబిఐ బ్యాంకు డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఎక్విప్‌మెంట్ సెర్మనీ'



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్:ప్రోగ్రామ్ ఆఫీసర్ హాస్పిటల్స్ సర్వీసెస్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో 'డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఎక్విప్మెంట్ సెర్మనీ' ఐడిబిఐ బ్యాంకు ఘనంగానిర్వహించింది. నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా టివివిపి పరిధిలోని ఆసుపత్రులకు అత్యవసర వైద్య పరికరాలను అందజేశారు. పేదలకు,అవసరమైన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమనికార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. అజయ్ కుమార్ కమిషనర్ టివివిపి పేర్కొన్నారు. ఈ సందర్భంగాపరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐడిబిఐ హోప్ కార్యక్రమాన్ని చేస్తున్న సేవలనుఅభినందించారు. జానకిరామ్, చీఫ్ జనరల్ మేనేజర్,జోనల్ హెడ్,ఐడిబిఐ బ్యాంక్,సందీప్ పట్నాయక్, జనరల్ మేనేజర్,సీనియర్ రీజినల్ హెడ్ ఐడిబిఐ బ్యాంక్ డా.సూర్యశ్రీ రావు, ప్రోగ్రామ్ ఆఫీసర్, హాస్పిటల్ సర్వీసెస్ ఇన్స్పెక్షన్స్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ మాట్లాడుతూ...ఆసుపత్రుల అభివృద్ధి కోసం ఐడిబిఐ బ్యాంక్ అందించిన మద్దతు వైద్యసేవలనాణ్యతను మరింతగా పెంచుతుందన్న ఆశభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి,ఏరియా ఆసుపత్రి,అర్బన్ కమిటీ హెల్త్ సెంటర్ల నుండి విచ్చేసిన మెడికల్ సూపరింటెండెంట్లు, మెడికల్ ఆఫీసర్లు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



వక్కలంక శ్రీనివాస్ రావు గురు స్వామి శనివారం గడ్డిఅన్నవరం శ్రీ వీర వేంకట సత్య నారాయణ స్వామి దేవస్థానం నుంచి 9 మంది స్వాములు ఇరుముడి కట్టుకుని శబరి యాత్రకు భయలు దేరారు. స్వాములు వక్కలంక శ్రీనివాస్ స్వామి, నాయకి విజయ్ స్వామి, రాజా స్వామి, సతీష్ స్వామి, గోవింద్ స్వామి, హనుమంతు స్వామి, రవి స్వామి, సురేష్ స్వామి, కార్తికేయ అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకుని శబరిమళకు బయలుదేరారు......

**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

సూర్య
www.suryaa.com
ఆదివారం
16 నవంబర్ 2025

# చలో కామారెడ్డి

● తరలి వెళ్లిన బీసీ ఉద్యమ నేతలు ● మహనీయుల విగ్రహాల వద్ద జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆధ్వర్యంలో కామారెడ్డిలో నిర్వహిస్తున్న బీసీ ఆక్రోశ సభకు ఎల్బీనగర్ నుంచి ఉద్యమకారులు భారీగా తరలి వెళ్లారు. ఎల్బీనగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యమ నేతలు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించేంత వరకు నిరంతరం పోరాటాలు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. 42బీసీ శాతం రిజర్వేషన్లు సాధన ఉద్యమం రోజురోజుకు తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం అవుతోందని ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే దిగివచ్చి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిలో బీసీలకు ఇచ్చిన హామీ లు అమలు చేసేందుకు తక్షణమే పూను కోవాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 42 శాతం బీసీ సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ గౌడ్, బీసీ కులాల సమన్వయ సంఘం అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, బీసీఐఎఫ్ వ్యవస్థాపక సభ్యులు చామకూర రాజు, కె వి గౌడ్, విశ్వనాధుల పుష్పగిరి, బొల్లంపల్లి ఆంజనేయులు, దుస్స యాదగిరి నేత,, తండ ఉపేంద్ర యాదవ్, పెద్ది జగదీష్ నేత, పాలకూరి అశోక్ గౌడ్ జ్ఞానేశ్వర్, సోషల్ జస్టిస్ పార్టీ నాయకులు బాలస్వామి, రాఘవేందర్ ముదిరాజ్, గోర శ్యామన్న, వేముల కొండల గౌడ్, చంద్రశేఖర్, కరీం,క్రుష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అరోరా పీజీ కళాశాలల స్నాతకోత్సవం !!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ,చిక్కడపల్లి లోని అరోరా పీజీ కళాశాలలు నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమం ఆర్టీసీ కళాభవన్ వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎన్ కిషన్ ,డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ ,ఓ యు ,హైదరాబాద్, ముఖ్య అతిథి ప్రొఫెసర్ రవికుమార్ జాస్తి రిజిస్ట్రార్ శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ విశిష్ట అతిథి డాక్టర్ సంజయ్ కుమార్ సాహూ సైంటిస్ట్ జి ఎస్ ఎల్ డి ఆర్ డి ఓ హైదరాబాద్, ప్రముఖ అతిధి శ్రీ శ్రీనివాస్ రెడ్డి కట్ట మేనేజింగ్ డైరెక్టర్ ఐడియా బైట్స్, హైదరాబాద్, ఆధ్యాత్మిక ప్రవచనకర్త డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి గారు ఈ కార్యక్రమంలో అరోరా గ్రూప్ చైర్మన్ శ్రీ నిమ్మటూరి అనుదీప్ గారు డైరెక్టర్ ప్రదోష్ చంద్ర పట్నాయక్ డాక్టర్ ఆర్ సుష్మ విభాగాధిపతులు బి సంతోష్ కుమార్ ఎం సుందరం డాక్టర్ నజియా అఫ్రోజ్ ఆర్ అర్జున్ రావు అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు స్నాతకోత్సవం సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పథకాలు అందజేశారు టాప్ టెన్ ర్యాంకులు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఎక్సలెన్స్ సర్టిఫికెట్స్ అందజేశారు

## చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 2025 బాలల దినోత్సవం సందర్భంగా విద్యా, కళలు మరియు అథ్లెటిక్స్‌లో అంతర్జాతీయంగా, జాతీయంగా అత్యంత ప్రతిభ కనబరిచిన ఐదు మంది విద్యార్థులకు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అనుబంధ సంస్థ అయిన చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఈ మేరకు నాయిస్ మేకర్స్ ఈవెంట్స్ సంస్థ సహకారంతో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయనిర్ణేతలు డా. పావని, డా. సరయు దేవభక్తుని చిల్డ్రన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కిన విద్యార్థిని విద్యార్థులు డెహ్రాడూన్‌లోని ఆసియన్ ఓపెన్ షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ ట్రోఫీ 2025లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన మిష్కా అగర్వాల్ కు "ది గ్లైడింగ్ గ్లోరీ అవార్డు" ను, సిబిఎస్ఈ క్లస్టర్ గోల్డ్ మెడలిస్ట్‌గా అథ్లెటిక్స్‌లో అత్యుత్తమ విజయానికి మరియు జాతీయ టాప్ 5 అథ్లెట్లలో స్థానం సంపాదించినందుకు బర్ధవల్ శివ శంకర్ కు "ది స్ప్రింటింగ్ స్టార్ అవార్డు" ను, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి డిజైన్ ఛాంపియన్‌షిప్ (సౌత్ జోన్)లో మొదటి స్థానాన్ని పొందిన అదితి సోమ కు "ది విజనరీ డిజైనర్ అవార్డు" ను, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో భరతనాట్యంలో నైపుణ్యం ప్రదర్శించిన కీర్తన రెడ్డి మడమడకల కు "కల్చరల్ హార్మనీ అవార్డు" ను, అంతర్జాతీయ పాఠ్యాంశాల యొక్క పదవ తరగతి బోర్డు పరీక్షలలో అన్ని సబ్జెక్టులలో %ూ?% సాధించి నందుకు ఆరుషి ముదిగొండ కు "ది అకడమిక్ ఎక్సలెన్స్ " అవార్డు ను మరియు సర్టిఫికెట్ లను హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి, డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేసారు. ఈ సందర్భంగా డిఆర్ఎస్ ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ, వేణుగోపాల్ విజేతలను అభినందించి మాట్లాడుతూ ఈ వేడుక విద్యార్థుల యొక్క ఆనందకరమైన సారాన్ని క్రీడా, సంగీతం, సృజనాత్మకత ను పెంపొదిస్తుందని, విద్యార్థులలో దాగి ఉన్న సృజన శక్తి, పరిశోధనలు రేపటి భవిష్యత్తుకు పునాదులు వేస్తాయని అన్నారు. విద్యా, కళలు మరియు అథ్లెటిక్స్ రంగాలలో రాణించడాన్ని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ ఐఎస్ డైరెక్టర్ సంజయ్ అగర్వాల్, రెసిడెన్సియల్ హెడ్ రాజేందర్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, అడ్మిన్ హెడ్ వినోద రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## మైండ్‌స్పేస్ సోషియల్‌లో బోహ్ బీ బీట్‌ల సందడి




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మైండ్‌స్పేస్ సోషియల్ వేదికగా "సోషియల్ సెలెక్టు ఎఫ్టీ. బోహ్!బీ పేరుతో మ్యూజిక్ ప్రియులకు హై-ఎనర్జీ సంగీత విందు అందుబాటులోకి రానుంది. డ్యాన్స్‌ఫ్లోర్‌ను కదిలించే కలర్‌ఫుల్ బీట్స్‌తో ఈ ఈవెంట్ సంబరాలు మరింత రసవత్తరం కానున్నాయి. సిద్ధార్థ్ నేగి అలియాస్ బోహ్!బీ ప్రతీ సెట్లో హిప్-హాప్, గారేజ్, అమాపియానో, ఫంక్, స్నోల్ వంటి విభిన్న జానర్లను కలగలిపి ఓ ప్రత్యేకమైన సంగీత ప్రయాణాన్ని అందిస్తారు. ఎనర్జీ, గ్రూవ్, రితమ్‌లతో నిండిన ఆయన బీట్‌లకు ప్రేక్షకులు ఆటోమేటిక్‌గా స్టెప్పులు వేయక తప్పదు. డేట్స్ రెడీ చేసుకోండి! బీట్‌లు టేక్‌ఓవర్ చేసేందుకు, గ్రూవ్‌లు స్టేజ్‌ను షేక్ చేయేందుకు, బోహ్!బీ మీ డ్యాన్స్‌ఫ్లోర్‌ను ఓ అద్భుతమైన ప్లేగ్రౌండ్‌గా మార్చేందుకు సిద్ధంగా ఉన్నారు. తేదీ: 15 నవంబర్ 2025, శనివారం సమయం: రాత్రి 8 గంటల నుంచి, జానర్: హిప్-హాప్ / హౌస్ / కమర్షియల్. వేదిక: మైండ్‌స్పేస్ సోషియల్.

## ప్రశాంత్ నగర్ కాలనీలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో శనివా రం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటించా రు. ఈ సందర్భంగా మంజు శంకర అపార్ట్మెం ట్ వద్ద పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు, ప్రమాదకరంగా మారిన కరెంటు వైర్లు సరిచేయాలని కాలనీ వాసులు, కార్పొరేటర్ ను కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్, వెంటనే ఆయా పనులు ప్రారంభించాలని విద్యుత్ శాఖ అధి కారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అధ్యక్షుడు నోరి.సత్యమూర్తి, మంజుశంకరా అపార్ట్మెంట్స్ అధ్యక్షులు సుబ్ర హ్మణ్యం, కార్యదర్శి రామకృష్ణ, లక్ష్మీ కవిత శ్రావణి, తులసి, మోహన్, రాములు, రాము, రవి, హరికిషన్, సచిన్, రవి సత్యనారాయ ణ, టీజీ సిపిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్, వారి సిబ్బంది పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో డొమెస్టిక్ గ్లాస్ కొత్త షోరూమ్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని జూమ్ టవర్ (హెచ్డిఎఫ్సి బ్యాంక్ పైన)లో డొమెస్టిక్ గ్లాస్ ఆధునిక షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. కంపెనీ డైరెక్టర్లు అబ్దే అలీ, ముస్తఫా సంయుక్తంగా ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నివాస, వాణిజ్య, హాస్పిటాలిటీ రంగాలకు అంతర్జాతీయ స్థాయి గ్లాస్ పరిష్కారాలను అందించాలనే తమ లక్ష్యం మరింత బలపడ్డదని తెలిపారు.ప్రారంభ కార్యక్రమానికి సీనియర్ ఆర్కిటెక్టులు సునీల్ పిల్లై, మధు కాబ్రా, మార్కెటింగ్ హెడ్ శ్రీహిత రెడ్డి, కంపెనీ సభ్యులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. సందర్శకులకు షోరూమ్‌లో ఫాసాడ్లు, స్లైడింగ్ డోర్లు, పార్టిషన్లు, రైలింగ్ సిస్టమ్‌లు వంటి ఆధునిక ఇన్‌స్టాలేషన్‌లను ప్రత్యేకంగా ప్రదర్శించారు. టెక్నల్, టెక్నోరైల్, కాన్వాస్ వంటి గ్లోబల్ భాగస్వామ్య బ్రాండ్ల ఉత్పత్తులను కూడా ఇందులో ప్రదర్శించడం విశేషం. వీటితో వినియోగదారులు అత్యాధునిక సిస్టమ్‌లు, వాటి వినియోగ సామర్థ్యాలపై ప్రత్యక్ష అనుభవం పొందగలిగారు. ఈ సందర్భంగా అబ్దే అలీ మాట్లాడుతూ, "ఈ షోరూమ్ మా దృష్టి, నాణ్యతలకు ప్రతీక. కస్టమర్లు, డిజైనర్లు గ్లాస్‌ను సృజనాత్మకంగా ఎలా వినియోగించుకోవచ్చో ప్రత్యక్షంగా తెలుసుకునే వేదిక ఇది" అన్నారు. సహవ్యవస్థాపకుడు ముస్తఫా మాట్లాడుతూ, "ప్రపంచ స్థాయి డిజైన్-ఆధారిత సిస్టమ్‌లను హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా విస్తరించడంపై మా దృష్టి ఉంది" అన్నారు.

# భారతీయ నాట్య కళలను భవిష్యత్ తరాలకు అందించాలి

### తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి

### సంచలనా స్కూల్ ఆఫ్ డ్యాన్స్ 42వ వార్షికోత్సవ వేడుకలు








రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 15 : భారతీయ నాట్య కళలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి అన్నారు. సంచలనా స్కూల్ ఆఫ్ డ్యాన్స్ 42వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా నాట్యం కరిష్యమీ పేరిట కూచిపూడి నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి పాల్గొని సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ డాక్టర్ కిరణ్మయి బోనాల, మీర్ పేట్ లయన్స్ క్లబ్ డా. ఎస్. సత్యనారాయణ, ఎన్నారై సిరిపాల్ రెడ్డి, సంచలనా స్కూల్ ఆఫ్ డ్యాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ నాట్య గురువు పద్మా కళ్యాణ్ సంచలనా స్కూల్ ఆఫ్ డ్యాన్స్ స్థాపించి గత 42 సంవత్సరాలుగా అనేక విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. పద్మా కళ్యాణ్ ఎంతోమంది కళాకారులను తయారు చేయడం విశేషమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం గురువు పద్మా కళ్యాణ్ శిష్యులు ప్రదర్శించిన పలు కూచిపూడి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## 'ఉద్యోగ విరమణ పొందిన ఎయిర్ ఇండియా ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి'



ముషీరాబాద్,మేజర్న్యూస్ఃఎయిర్ ఇండియా రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్‌లో రద్దైన పెన్షన్‌ను పునరుద్ధరించాలని, కేంద్రప్రభుత్వం పెన్షన్ల రద్దు చేయడంపై నిరసన ధర్నా నిర్వహించారు. పీఆర్ రవీందర్( కన్వీనర్),ఎంఎఫ్ఆశీర్వాదం (కో-కన్వీనర్/ ఆల ఇండియా టెక్నికల్అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు),వినాయకరావు, రాజ్‌కుమార్,యు.రాజ్‌గోపాల్, విధాన్‌శర్మ,ఉమేశ్‌చంద్ర,మధు, మురళి, సత్యనారాయణ,ప్రసన్న, మిరిండా,క్రిష్ణలు పాల్గొన్నారు .హైదరాబాద్ డివిజన్‌లో 2500మంది ఎయిర్ ఇండియా ఎంప్లాయీస్‌కు పెన్షన్లు రావడం లేదన్నారు.ఎన్నో ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం ఉండగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఎయిర్ ఇండియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెన్షన్ ,ఉచిత మెరుగైన వైద్యసౌకర్యం అందడం లేదని, నామమాత్రపు వైద్యమే అందుతుందని వాపోయారు.దేశవ్యాప్తంగా 25వేల మంది ఎయిర్ ఇండియా ఉద్యోగులకు పెన్షన్లు అందడం లేదన్నారు.1999నుండి పెన్షన్లు రద్దు అయ్యాయని కేంద్రప్రభుత్వం పునరాలోచన చేసి పెన్షనర్లకు న్యాయం చేయాలని కోరారు.ఎయిర్ ఇండియా ప్రభుత్వ సంస్థను 'టాటా 'కంపెనీకి ఇచ్చేసి (2021 లో)ప్రైవేట్ పరం చేయడంతో ఈ అవస్థలు తమకు వచ్చాయని అన్నారు.సంస్థ ప్రైవేట్ కావడంతో ఉద్యోగులపై భారం , ఒత్తిడి పెరగడం , తమకు అందుబాటులో ఉన్న ఉద్యోగులతోనే పనిచేయించుకోవడంతో తరచూ విమాన ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సెంట్రల్ ట్రైనింగ్ఎస్టాబ్లిష్‌మెంట్(సీటీఈ)ను ఈ నగరం నుండి సంవ త్సరం క్రితం గుర్‌గావ్‌కు తరలించడం బాధాకరమని ఎయిర్ఇండియా ఉద్యోగులకు పలు కేటగిరీల్లో అంతర్జాతీయం గా ఇక్కడ ట్రైనింగ్ ఇచ్చేవారని తెలిపారు.ఉద్యోగంలో చేరేటప్పుడు వేతనంపై 40శాతం పెన్షన్ ఇస్తామన్నారని కానీ అది రద్దు కావడంతో వృద్ధాప్యంలో ఎయిర్ ఇండియా ఉద్యోగులకు ఆర్థిక వెసులుబాటు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేసారు. తమ ఆందోళన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని వారు తెలిపారు.సీఎఫ్ఎంఎస్‌ను సీజీహెచ్ఎస్‌కు ఇచ్చారన్నారు.గౌరవంగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగులువ కోరారు. ఎన్‌హెచ్‌ఏ నుండి సీజీహెచ్ఎస్ బిల్లులు చెల్లించాలని కోరారు. 2 మరియు 3 పీఆర్‌సీ పెండింగ్ బకాయిలు చెల్లించాలని తెలిపారు.

## పల్లవి ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా "ఈక్వాలిటీ కప్" వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు







హయత్ నగర్, మేజర్ న్యూస్ : హయత్ నగర్ లోని పల్లవి ఇంజినీరింగ్ కాలేజీలో ఈక్వాలిటీ కప్" వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి.. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 58 వాలీబాల్ జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నాయి. ఈ పోటీల్లో 42బాలుర జట్లు, 10బాలికల జట్లు పాల్గొని సత్తా చాటాయి. శనివారం నిర్వహిం చిన ముగింపు వేడులను ముఖ్య అతిథిగా హాజరైన చిన్న జీయర్ స్వామీజీ ఆశీర్వచనాలతో ప్రారంభించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, దేవనాథ జీయర్ స్వామివారు, రిటైర్డ్ ఐఏఎస్ జగదీశ్వర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవీన్ కుమార్, ఎస్జీఎస్ మూర్తి, కాలేజీ ప్రిన్సిపాల్ ఎం బీ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లవి ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్, డీపీఎస్ స్కూల్స్ ప్రో. చైర్మన్, పల్లవి గ్రూప్స్ అధినేత ఎమ్మెల్సీ మల్క **కొమరయ్య మాట్లాడుతూ** " పల్లవి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యతోపాటు క్రీడలు, సాహిత్యం, సాంస్కృతి సంప్రదాయాలపై యువతకు, విద్యార్థులకు అందిం చడంలో ఎప్పుడు ముందు ఉంటుంది" అని అన్నారు. కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన ఉపాధ్యాయ, ఉపాధ్యా యేతర సిబ్బంది కి, టోర్నమెంట్ నిర్వాహ కులకు కృతజ్ఞతలు తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్ లో బాలుర విభాగంలో విజేతగా గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీ, రన్నరప్ గా శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజీ, బాలికల విభాగంలో విజేతగా శ్రీ ఇందు ఇంజనీరింగ్ కాలేజీ, రన్నరప్ గా నిలిచిన మర్రి లక్ష్మారెడ్డి ఇన్ స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ లకు చెందిన క్రీడాకారులకు త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, దేవనాథ జీయర్ స్వామివారు బహుమతులు అందజేశారు.



# ఆచార్య వినోబాబా వేకు నివాళి




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆచార్య వినోబావే 43వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. శనివారం సర్వసేవ సంగ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పాల్గొని నివాళులర్పించి, ఆయన సేవలను గుర్తుకు చేసుకున్నారు.

## స్వీట్ షాప్‌ని ప్రారంభించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివి జన్ హయత్ నగర్, కుంట్లూరు రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ సీతారాం స్వీట్ షాప్ ను శనివారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొక్కుల నరసింహారెడ్డి హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు స్వీట్ షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్వీట్ షాప్ యాజమాన్యం అనిల్, పవన్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 5 మంది ట్రాన్స్ జెండర్లు అరెస్ట్

### సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ స్పెషల్ డ్రైవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వారం రోజుల పాటు రాత్రిపూట చేపట్టిన ప్రత్యేక డ్రైవ్లో 5 మంది ట్రాన్స్‌జెండర్లను అరెస్టు చేసినట్టు ఉమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన తెలిపారు. 3 పీఐటీఏ కేసుల్లో 4 బాధితులను రక్షించి, 08 మంది నిందితులను పట్టుకున్నామన్నారు. అలాగే సైబరాబాద్ షీ టీమ్స్ కమిషనరేట్ పరిధిలో 140 డెకాయ్ ఆపరేషన్లు చేపట్టి బహిరంగ ప్రదేశాల్లో అసభ్య చర్యలకు పాల్పడిన 87 మందిని రెడ్హ్యాండెడ్గపట్టుకున్నారు. వీరిలో 82 మంది కేసులు నమోదు చేయగా, మిగిలిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. కుటుంబ కౌన్సిలింగ్, సీడీ ఈ డబ్ల్యూ కేంద్రాల్లో భార్యాభర్తల కుటుంబ వివాదాల్లో ఉన్న 28 కుటుంబాలను తిరిగి కలిపే ప్రయత్నాలు చేసినట్లు డీసీపీ పేర్కొన్నారు. సైబరాబాద్లోని వివిధ ప్రాంతాల్లో మానవ, పిల్లల అక్రమ రవాణా, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లల హక్కులు, బాల కార్మికులు, యాచించడం, సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అలాగే మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100 ప్రాముఖ్యత, క్రైమ్స్ 1930 మొదలైన వాటి గురించి వివరించారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ కాలనీ కి చెందిన శ్రీమతి మదపతి దివ్య గారికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ ద్వారా మంజూరైన రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన మంజూరి పత్రాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రిక్ శ్రీనివాస్, అనిల్ కావూరి, జిల్లా గణేష్, ఎల్లం నాయుడు, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పరిపాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారు : డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయంతో అది నిరూపితమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని, అందువల్లే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఈ స్థాయి గెలుపు సాధ్యం అయిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు నిదర్శనం అని, కాంగ్రెస్ పరిపాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ.. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగ నియామకాలు వంటి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని..వాటి ఎఫెక్ట్ ఫలితంలో ప్రస్ఫుటించిందన్నారు. మరోవైపు తనను ఇంచార్జిగా నియమించిన సోమాజిగూడ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ లభించిందన్నారు. ఈ క్రమంలో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాల్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, డివిజన్ ఇంచార్జి మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం తనకు కేటాయించిన డివిజన్ లో సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక కార్పొరేటర్ సంగీత యాదవ్, ఇంచార్జి ఎమ్మెల్యేలతో కలిసి ప్రతి గల్లీగల్లీ తిరిగానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి అపార్ట్ మెంట్ కు వెళ్లి అన్ని వర్గాలతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. అలా చేయడం వల్లే సోమాజిగూడ డివిజన్ లో పోలైన ఓట్లలో 51శాతం ఓటింగ్ కాంగ్రెస్ పార్టీకి వచ్చిందన్నారు. గతంలో ఈ డివిజన్ లో బీఆర్ఎస్, బీజేపీకి భారీ ఓటింగ్ ఉండేదని.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చెప్పిన వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేయడం వల్లే ఇక్కడ ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. అందులో భాగంగా బీజేపీ, బీఆర్ఎస్ లు చతికిలపడ్డాయన్నారు. తనను నమ్మి సోమాజిగూడ బాధ్యతలు అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ఇంచార్జి మంత్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి తాను ప్రచారం నిర్వహించిన సోమాజిగూడ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీకి భారీ లీడ్ రావడం తనకు చాలా సంతృప్తి కలిగించిందన్నారు.

# వసతుల కల్పనలో విఫలం అయిన కమిషనర్‌ను బదిలీ చేయాలి

### నిజాంపేట్ జెయింట్ యాక్షన్ కమిటీ





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ ప్రస్తుత గ్రేడ్ 3 స్థాయి కమిషనర్ మౌలిక వసతుల కల్పనలో, అవినీతి అక్రమాలు, ఆర్థిక నిధుల దుర్వినియోగం, ఫిర్యాదులపై ఉదాసీనత వంటి అంశాల్లో విఫలమయ్యారని అన్నారు. ప్రస్తుత కమిషనర్ ని బదిలీ చేసి గ్రూప్ వన్, ఐఏఎస్ అధికారిని కార్పొరేషన్ కి కమిషనర్ గా నియమించి, కార్పొరేషన్ను కాపాడాలని శనివారం నిజాంపేట్ కార్పొరేషన్ చైన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా, కోతులకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడు తూ తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం కార్పొరేషన్ల కి కమిషనర్ గా నియమించాలంటే కనీస గ్రూప్ వన్ లేక ఐఏఎస్ అధికారులు కమిషనర్ గా నియమించాలన్నారు. గతంలో ఐఏఎస్ అధికారి, ముగ్గురు గ్రూప్ అధికారులు ఇద్దరు గ్రూప్ టు అధికారులు కమిషనర్ గా పనిచేయడం జరిగిందన్నారు. 2022 తర్వాత కార్పొరేషన్ కు అర్హత లేకుండా గత ప్రభుత్వం ఒక వెటర్నరీ డాక్టర్ని కమిషనర్ గా నియమించి కార్పొరేషన్ బ్రస్ట్ పట్టించడమే కాకుండా దివాలా తీయడానికి కారణమయ్యారని అన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఐఏఎస్ అధికారులు కానీ గ్రూప్ వన్ అధికారిని నియమించకుండా చిన్న మున్సిపాలిటీకి కమిషనర్ గా చేయాల్సిన ప్రస్తుత కమిషనర్ ని కార్పొరేషన్ కు కమిషనర్ గా ఎలా నియమించారని ప్రశ్నించారు. ప్రస్తుత కమిషనర్ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ, తన వర్గం వరకే కాంట్రాక్టులు, తన వర్గం వారిని ఉద్యోగులుగా బదిలీలో తెచ్చుకొని ఉన్నతమైన పోస్టులు ఇస్తూ కార్పొరేషన్ లో వర్గ విభజన తీసుకొచ్చారన్నారు. రెండుసార్లు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు పొందిన కార్పొరేషన్ లో ఎక్కడ చూసినా పరిశుభ్రత లేకుండా అపరిశుభ్రమైన కార్పొరేషన్ ఏర్పడిందన్నారు. ప్రస్తుత కమిషనర్ను తక్షణమే మార్చివేసి ఐఏఎస్, గ్రూప్1 అధికారులను నియమించాలని డిమాండ్ చేస్తున్నామని, లేనియెడల అతి త్వరలో కలెక్టర్, సిడిఎంఏ ఆఫీస్ ముందు కార్పొరేషన్ ప్రజలతో కలిసి కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, డాక్టర్ రాజు, అమలేశ్వరి, మల్యాల రమణి, రామచంద్రనాయక్, మేకల నగేష్, శ్రీనివాస్ గౌడ్, పులి బలరాం, కత్తి భీమరాజు, ఆంజనేయులు, చందు, అరుణ్ రావు, నర్సింగ్, సాయి కృష్ణారెడ్డి, అశోక్ నాయక్, మాధవరావు, శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి, రాజు, హనుమయ్య, వీహెచ్పీ నేత వెంకటేష్, రామకృష్ణారెడ్డి, నరేష్ గుప్తా, లానా, నరోతం రెడ్డి, పాండు, బృందావన్ కాలనీ చంద్రశేఖర్, సాయి కృష్ణ కాలనీ సురేష్, వినోద్ నాయక్, శ్రీధర్ వారి మిత్రమండలి, వివిధ కాలనీలా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికంగా మన భారతదేశం చాలా గొప్పది

### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆధ్యాత్మికంగా మన భారతదేశం చాలా గొప్పదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో భక్తులు కోసం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, కార్పొరేటర్ ప్రారంభించారు. ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చార ణల మధ్య ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్పొరే టర్ పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ వేడుక ఈ ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు బాలరాజు, కనకయ్య, మల్లేష్, నర సింహ, నాగరాజు, రామచందర్, సిద్ధులు, సుధామ, రవి, అశోక్, స్థానిక భక్తులు, మహిళా సంఘాలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలనాగమ్మ జానపద పద్యనాటకం ప్రదర్శన!



ముషీరాబాద్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక సంస్థ, టీబీఆర్ ఆర్ట్ క్రియేషన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సంస్థ ప్రథమ వార్షికోతవం, బాలల దినోత్సవాలను భారత్ వికాస్ పరిషత్‌లో నిర్వహించారు. నాటకసమాజాల శాఖ అధ్యక్షుడు జి.మణిపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కటారి సత్యనారాయణ ,నాటకసమాజాల శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు. టీఎంచక్రవర్తి ఆర్గనైజర్, రఘువీర్ స్టేజీ పర్యవేక్షణ చేసారు. ఎస్.స్వామి చౌదరి కార్యవర్థి, టి.బాబురాజు బాలవర్థి, యం.అర్జున్‌రావు మాయలపకీర్, మణిశ్రీ బాలనాగమ్మగా నటించారు. సరస్వతి, సురభిజ్యోతి, యం.నర్సింగ్, .వెంకటేశ్, ఎం.శ్రీనివాస్, గురునాథాచారి..ఈ నాటకంలో తమ పాత్రల అభినయంతో సమ్మోహనపరిచారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# సేవా దృక్పథానికి ప్రతీక డాక్టర్ షీలా బ్రదర్స్

- విశేష సేవలు అందిస్తున్న డాక్టర్లు
- ప్రపంచంలోని టాప్ 50 మంది డాక్టర్‌లలో వీరు ఫేమస్
- డాక్టర్ శ్రీనివాస్ శీలా, డాక్టర్ హరినాథ్ శీలాలు అద్భుత సేవలు
- గ్రామీణ స్థాయి నుండి అమెరికా వరకు
- నిరంతర సేవలతో తెలుగువారికి ఎంతో మేలు









హైదరాబాద్, మేజర్ న్యూస్: గ్రామీణ స్థాయి నుండి అమెరికా వరకు డాక్టర్లుగా సేవలందిస్తున్నారు డాక్టర్ షీలా బ్రదర్స్. నల్గొండ జిల్లాకు చెందిన షీలా శంకరయ్య, ధన లక్ష్మి దంపతుల కుమారులు డాక్టర్ (గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్) విద్యనభ్యసించి అమెరికా వెళ్లి తెలుగువారికి సేవలందిస్తున్నారు. అమెరికాలో వివిధ రాష్ట్రాలలో ఐదు ఆసుపత్రిలు ప్రారంభించారు. అట్టడుగు స్థాయి నుండి వచ్చినప్పటికీ డాక్టర్లుగా షీలా బ్రదర్స్ అమెరికా రాష్ట్రంలో తెలుగువారికి విశేష సేవన అందిస్తున్నారు. దీంతో తెలుగు అసోసియేషన్ వారు సన్మానాలు సత్కారాలు చేస్తున్నారు. అమెరికాలోని తన కుమారుడికి వద్దకు వెళ్లిన జన అధికార సమితి అధ్యక్షులు చేరాల నారాయణ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్లు శ్రీనివాస్ శీలా, హరినాథ్ శీలాను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టిలో నుంచి వచ్చిన మాణిక్యాలలా షీలా శంకరయ్య ధనలక్ష్మి పుణ్య దంపతుల కుమారులు డాక్టర్ శ్రీనివాస్ షీలా, డాక్టర్ హరినాథ్ శీలా లు చేస్తున్న సేవలు అద్భుతమని కొనియాడారు. పోరాటాల కింద నల్లగొండ జిల్లాలో జన్మించిన ఈ డాక్టర్లు అమెరికాలోని 5 ఆస్పత్రులు స్థాపించి, సేవా దృక్పదం ద్వారా సేవలు అందిస్తూనే తెలుగువారికి విశేషమైన సేవలు అందించడం తెలుగు వారు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. ఇలాంటి డాక్టర్లను స్వదేశమైన ఇండియా తెలంగాణ ప్రాంతంలో భవిష్యత్తులో అభినందించడం జరుగుతుందన్నారు.

# సీఎం రేవంత్‌కు అభినందనల వెల్లువ

**శాలువా కప్పి సత్కరించిన టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం**



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేసిన సందర్భంగా టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం సీఎం రేవంత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన శుభ సందర్బంగా విజయ సారధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగడ్బందీగా అమలు చేయడంతో రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధినీ కోరుకున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తెలంగాణ ప్రజానీకానికి చేసిన ద్రోహానికి జూబ్లీహిల్స్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

# విజ్ఞాన్ విద్యార్థులచే ఘనంగా మోడల్ ఐక్యరాజ్య సమితి







నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజ్ఞాన బో ట్రీ స్కూల్ నిజాంపేట్ లో విద్యార్థులు మోడల్ ఐక్యరాజ్య సమితి సమావేశాలను శనివారం అద్భుతంగా నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి విచ్చేశారు. గౌరవ అతిథిగా మాజీ ఐఏఎస్ అధికారిణి పూనం మాల కొండయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత భవిష్యత్తుకు కలలు, క్రమశిక్షణ, సంకల్పం ముఖ్యమని అన్నారు. తల్లిదండ్రులు చెప్పింది నచ్చకపోతే తమ ఆకాంక్షల గురించి వివరంగా చెప్తే తప్పనిసరిగా ప్రోత్సహిస్తారని అన్నారు. ఈ కాలంలో అభివృద్ధిలో స్త్రీ పురుషభేదం లేదన్నారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. డిజిటల్ యుగంలో సాంకేతికతను సమర్థవంతంగా, జాగ్రత్తగా ఉపయోగించాలని హెచ్చరించారు. విజ్ఞాన్ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాల ద్వారా స్థానిక జాతీయ అంశాలతో పాటు అంతర్జాతీయ అంశాలోకూడ అవగాహన కలిగించటం ప్రోత్సహించటం అభినందనీయమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు మానవ హక్కులు, ఆర్థిక అభివృద్ధి, వేగంగా పెరుగుతున్న గ్లోబలైజేషన్, ఉగ్రవాదం మొదలైన అంశాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వాటిని పరిష్కరించడానికి యువత చొరవ తీసుకోవాలన్నారు. యువత సమాజ నిర్మాణంలో కీలక పాత్రను పోషించాలి దానికి సిద్ధంగా ఉండాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని తమ మేధస్సుకు పదును పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ వైట్ చైర్పర్సన్ రాణి రుద్రమదేవి మాట్లాడుతూ విజ్ఞాన్ విద్యార్థుల సర్వతోముఖ వికాసానికి కృషి చేస్తుందని, విజ్ఞాన్ విద్యార్థుల కోసం ఈవెంట్లు నిర్వహిస్తుందని, నిత్యం ఏదో ఒక ఈవెంట్ పాఠశాలలో జరుగుతుందని, ప్రతి విద్యార్థి ఎదో ఒక ఈవెంట్ లో పాల్గొనేలా చూస్తామని, అలాగే వార్షికోత్సవం లాంటి కార్యక్రమాలు ప్రోగ్రామ్స్ , బడ్జెట్, రిపోర్టులు తయారుచేసి చదవడం మొదలైనవన్నీ పూర్తిగా విద్యార్థులే చూసుకుంటారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకోవడం, వారికి పుస్తకాలు అందజేయడం, వృద్ధాశ్రమాలకు సేవలను అందించడం, దానధర్మాలు చేయడం లాంటి కమ్యూనిటీ సర్వీసెస్ కూడా విజ్ఞాన్ ప్రోత్సహిస్తుందన్నారు. చదువుతోపాటు క్రీడలకు, ఇతర అంశాలకు కూడా కర్యులంలో ప్రాధాన్యమిస్తామని, స్ఫూర్తిదాయకమైనటువంటి వ్యక్తులను తీసుకువచ్చి విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్ పద్మావతి, వైస్ ప్రిన్సిపల్ ఏవిఎన్ పద్మజ, విద్యార్థులు, తల్లిదండ్రులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ ఆవేర్‌నెస్- గడప గడపకు ప్రోగ్రామ్‌లో పాల్గొన్న సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆదేశాలమేరకు శనివారం సౌత్ జోన్ డి.సి.పి. జోన్ పరిధిలో సైబర్ క్రైమ్ గడప గడపకు ప్రొగ్రామ్‌ను సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకుగాను ప్రతి ఒక్కరు సైబర్ సింహాలుగా ముందుకు రావాలన్నారు. ఏవరైనా సైబర్ మోసానికి గురిఅయితే అట్టి వారు వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ అదనపు డి.సి.పి. మహ్మద్ మాజీద్,ఏ.సి.పి.లు సిహెచ్.చంద్రశేఖర్,చంద్రశేఖర్, మహ్మద్ జావీద్,శ్యామ్‌సుందర్‌తోపాటు ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,కార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జాగృత్ హైదరాబాద్-సురక్షిత్ హైదరాబాద్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దేశంలో సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకుగాను దేశ వ్యాప్తంగా సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన నేపథ్యంలో "జాగృత్ హైదరాబాద్-సురక్షిత్ హైదరాబాద్ "కార్యక్రమాన్ని శనివారం రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌తోకల్సి " సైబర్ సింహ"వాలంటీర్ క్యాంపెయినింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సైబర్ ఆవేర్‌నెస్ డే సందర్భంగా డోర్ టు డోర్ ప్రచారం,కమ్యూనిటీ మీటింగ్,డిజిటల్ సేఫ్ట్ ప్రదర్శనలువంటి కార్యక్రమాలు నిర్వహించి,ప్రజలకు తగిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డి.జి.పి. శివధర్‌రెడ్డి మాట్లాడుతూ నగర పరిధిలో 23 కేంద్రాల్లో ఆవేర్‌నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు,ఈ సమావేశంలో డి.సి.పి.,అదనపు డి.సి.పి.,ఏ.సి.పి. లు,ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు, ఇతర సబార్డినేట్ అధికారులు,2400 మంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'సంధ్యా సరాగాల పల్లవి' దేశభక్తి గీతాలాపాన!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సంధ్యాసరాగాల పల్లవి సాంస్కృతిక సంస్థ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు గాన నీరాజనం నిర్వహించారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. భాగ్యశ్రీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గాయనీ గాయకులు దేశభక్తిగీతాలను ఆలపించారు. ముఖ్యఅతిథిగా వంశీసంస్థల అధినేత వంశీరామరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆధ్యాత్మికవేత్త వీణాపాణి పాల్గొని మాట్లాడుతూ బాలలకు దేశభక్తిగీతాలను నేర్పాలని కోరారు. భాగ్యశ్రీ, రమణారెడ్డి, ఇజాయిత్ అలి, గంగరాజు, రాంగోపాల్, లక్ష్మీ,నాగమణి దేశభక్తిగీతాలను ఆలపించారు. అతిథులు గాయనీ గాయకులను అభినందించారు.